


# నవభూమి

## జిల్లా అనుబంధం

30 జూన్,2025 సోమవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in





# తెలంగాణలో విలీనం చేయాలి

- ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను
- తెలంగాణలో విలీనం చేయాలి
- కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి



**కొత్తగూడెం జూన్ 29 నవభూమి ప్రతినిధి:** కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం సందర్భంగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయనకు స్వాగతం పలికారు. పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరారు. నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, ఆదివారం దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థిరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, మార్క్ ఫెడ్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యుమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐసీఏఆర్ మరియు యూజీసీ మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని, భౌగోళిక సూచిక (జి ఐ) ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు.

పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఉపాధి హామీ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు మరియు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.

ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి. ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు. భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%రి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం మరియు తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో మరియు రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక సరఫరాకు

# పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ
- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ



**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 29:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు. ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాల్వంచలో 11 కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు

- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



**పాల్వంచ జూన్ 29 నవభూమి ప్రతినిది:** నిషేధిత గంజాయి ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పాల్వంచ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి, నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఇందుకు సంబందించిన వివరాలు సిఐ సతీష్ కధనం మేరకు.... శనివారం సాయంత్రం పట్టణ పరిధి లోని భద్రాచలం రోడ్ లో గల రెజీనా స్కూల్ సమీపంలో పట్టణ ఎస్ఐ సుమన్ తో పాటు, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానస్పదంగా ఉన్న ఓ వాహనాన్ని ఆపి తనఖీ చేస్తుండగా, అందులో సుమారు 11,100 కెజిల గంజాయి లభించింది.



## పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్ట్



**ములకలపల్లి జూన్ 29 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో వెలకంవారిగుంపు గ్రామ శివారులో పోలీసులు పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్న వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ దాడిలో మొత్తం 12 మంది వ్యక్తులు పోలీసుల చేతిలో చిక్కగా, వారివద్ద నుంచి ఐదు మోటార్ సైకిల్లు, 35,000 రూపాయిలు నగదు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలుపుతూ 12 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు

## నేడు ప్రజావాణి: కలెక్టర్




**కొత్తగూడెం జూన్ 29 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఉపకారవేతనాలకు దూరమవుతున్న మైనారిటీ విద్యార్థులు

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ జూన్ 29 నవభూమి ప్రతినిధి:** అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దూరమవుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకారవేతనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1.50 లక్షలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు 2 లక్షల ఆదాయ పరిమితి గతంలో ఉండేదని, 2022 లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీ విద్యార్థులకు కూడా పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ పరిమితిని 2 లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని, అయినప్పటికీ ఈ-పాస్ పోర్టల్‌లో విద్యార్థులు ఉపకారవేతనాలకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునేటప్పుడు 1.50 లక్షల ఆదాయ పరిమితి ఉన్న వారికి ఆన్లైన్ స్వీకరించడంలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి జరిగిన పొరపాటును సరిదిద్దుకొని 1.50 లక్షలు ఉన్న ఆదాయ పరిమితిని అర్హులుగా ప్రకటిస్తూ వెంటనే ఈ-పాస్ పోర్టల్‌లో మార్పులు చేసి గడువు తేదీని 10 రోజులు పొడిగించాలని కోరారు

## ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ■ సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్

**ములకలపల్లి జూన్ 29 నవభూమి:** పోడు సాగుకు ఆటంకం కలిగిస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ములకలపల్లి మండల కేంద్రంలో పోడు సాగుదారుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పోడు సాగు చేసుకునే హక్కు గిరిజనులకు ఉంటుందని అట్టి హక్కులకు భంగం కలిగిస్తూ పదే,పదే సాగుదారుల కు ఆటంకం కలిగిస్తూ, వారి పై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులు అటవీ హక్కుల చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోడుభూమి సాగు చేస్తూ గ్రామసభ ఆమోదం పొందిన ప్రతి గిరిజన రైతుకు హక్కు కల్పించాలని చట్టం చెబుతుండగా ఫారెస్ట్ అధికారులు మాత్రం ఇవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చట్టాలని



దిక్కరిస్తున్నారని అన్నారు.ఇకనైనా పోడు సాగుదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా సాగుకు ఆటంకం కలిగించకుండా ఉండాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్, నాగబాబు, రమణ, చుక్కయ్య, లక్ష్మి, వెంకటమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.రమణ మూర్తికి పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ఘన సన్మానం





**ఖమ్మం నగరం, నవభూమి,జూన్ 29:** పెవిలియన్ గ్రౌండ్‌లో నిత్య నడక సీనియర్ సాధకులైన పెరుమాళ్ళ వెంకట రమణ మూర్తి కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల నందు పనిచేసి జూన్ 30వ తేదీన పదవీ విరమణ చెందుతున్న సందర్భంగా ఈరోజు ఆదివారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పి.వి. రమణ మూర్తి పదవీ విరమణ వేడుకను నడక సాధకులు.మరియు కమిటీ ,వారి బాల్య స్నేహితులు, సన్నిహితులు కలసి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రామనాథం, రాకమ్ శ్యాం బాబు మాట్లాడుతూ పి.వి. రమణ మూర్తి శ్రీమతి భాగ్య లక్ష్మిల ను శాలువాలతో, బొకే,జ్ఞాపిక పూవులతో ఘనంగా దంపతులను సత్కరించి వారి గణ గుణాలను, సేవానిరతిని కొనియాడారు. అనంతరం పి.వి. రమణ మూర్తి పంపిణీ గావించిన మిఠాయిలు, పండ్లు, రాగిజావను అందరూ ఆస్వాదించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకట్, వెంకటే శ్వర్లు,రమా శేఖరం,దామోదర్ రెడ్డి, భీమి రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, కోటయ్య, సుదర్శన్, శ్రీరాములు, మల్లిఖార్జున్, మందా వెంకటేశ్వర్లు, కిరణ్మయి,రమా, సబిత, మాధవి, ఉమా, పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ జూన్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. మరియు అన్నప్రా శనలు, వాహన పూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత



పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్రి రాంరెడ్డి, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

## ఉపాధి హామీలో కొత్త పనులు

**జగిత్యాల, జూన్ 29 నవభూమి ప్రతినిధి:** ఉపాధిహామీ పథకం కింద వర్షాకాలంలో కూలీలతో పలు రకాల పనులు చేయించే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు శ్రీకారం చుట్టారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబం వంద రోజుల పనులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సిబ్బంది ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. కొత్త పనులకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు ఇవ్వాలని రైతులను కోరారు. అయితే కూలీలకు ఎంతగా పెరిగితే అంత నిధులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. మ్యాన్ డేస్ పెరిగితేనే ఇతర నిర్మాణలకు నిధులు ఇచ్చే విధంగా ఈ పథకం రూపకల్పన చేశారు.

ఈజీఎస్‌లో చేపట్టే పనుల వివరాలు...

పంట కాల్వలు, చేపల చెరువు, ఇంకుడుగుంతలు, కంపోస్ట్ ఎరువు, పంట పొలాలకు రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంచడంతో పాటు పండ్ల తోటలు, కొబ్బరి మొక్కలు, పామాయిల్ మొక్కల పెంపకం, మునగ, జామ, బత్తాయి, మామిడి, సపోట, వెదురు వనం పెంచడం, మేకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫారాల నిర్మాణం చేపడతారు. ఇవేకాకుండా మరో 18 రకాల పథకాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పనులు రైతులకు అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయంలో మేలు జరుగుతుంది. భూమి చదునుతోపాటు వివిధ పథకాలను వర్తింప చేసేందుకు ఈజీఎస్ అధికారులు పల్లెబాట పడుతున్నారు. పంట కాల్వలతో చెరువుల నుంచి నీటిని పొలాలకు పంపించడం, చెరువుల పూడిక తీతతో నీటి నిల్వలు, పాంఫాండ్‌తో పొలాల చదును, ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు పెరుగుతదల, నాడపు కంపోస్ట్‌తో పంట పొలాలకు సేంద్రియ ఎరువు లభిస్తుంది. మేకలు, గొర్రెలు, గేదెల పెంపకానికి షెడ్ల నిర్మాణాలు ఈ పథకంలో చేపట్టనున్నారు.

కూలీలకు ఆర్థిక ప్రయోజనం

## నాగా సీతారాములుకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల**



**కొత్తగూడెం జూన్ 29 నవభూమి ప్రతినిధి:** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగ సీతారాములు ను ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నాగా సీతారాములు చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇస్తే యాదవ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని ఆకాంక్షించారు

## మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయంపై దాడికి సిపిఎం ఖండన



**బూర్గంపాడు జూన్ 29 నవభూమి ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడిని ఖండించారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని, అది కొందరికి నచ్చని యెడల అది అబద్ధం ప్రచారం అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు, కానీ ఛానల్ కార్యాలయంపై దాడి చేసి శాంతి భద్రతలకు యుగాంతం కలిగించే వారిపై ప్రభుత్వం దక్షిణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. దేశంలో ఎవరికి వ్యక్తిగత స్వేచ్చను హరించే హక్కు లేదన్నారు. రాజ్యాంగం హక్కులను కార్యాలయం దాడి హేయమైన చర్యగా అన్నారు. స్వేచ్చను భయపెట్టి చర్యలు ప్రజాస్వామ్యం విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అలాంటి దాడుల్ని చట్ట పరువైన చర్యలు తీసుకోవాల్సిందిగా అన్నారు

## యూరియా తిని 11 మేకలు మృతి



**ములకలపల్లి జూన్ 29 నవభూమి:** ములకలపల్లి మండల పరిధి లో మంగపేట గ్రామానికి చెందిన వ్యక్తి వాడె ధారయ్య. మేకలు పదకొండు యూరియా తిని ఆదివారం నాడు మృతి చెందాయి. ఓ రైతు ట్రాక్టర్ పై యూరియా బస్తాల లోడు తీసుకెళ్తుండగా ఒక యూరియా బస్తా పడిపోవడంతో యూరియా రోడ్డు మీద పోయింది. దానిని తినడం వల్లే మేకలు మృత్యువాత పడ్డాయని స్థానిక రైతులు తెలియజేస్తున్నారు. మృతి చెందిన మేకల విలువ సుమారు లక్ష యాభై వేల రూపాయలు వరకు ఉంటుందని, రైతు ధారయ్య తనను ప్రభుత్వమే ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాడు

# కమ్యూనిజానికి అంతం లేదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక











**ఇల్లెందు జూన్ 29 నవభూమి ప్రతినిధి:** కమ్యూనిజానికి, కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షం ఉండి పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇల్లెందు పట్టణ కేంద్రంలో 24వ వార్డు కమ్యూనిటీ హాల్ నందు ఏపూరి బ్రహ్మం మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన సిపిఐ పట్టణ 18వ మహాసభలో ముఖ్య అతిథిగా సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. దేశ స్వతంత్రం కోసం ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీకి, కమ్యూనిజానికి అంతం లేదని, బూర్జువా పార్టీలతో విసుకు చెందిన ప్రజలు నేడు కమ్యూనిస్టు పార్టీల వైపు వేల మంది తరలి వస్తున్నారని, వారికి నాయకత్వం వహించి సరైన మార్గంలో మనం నడిపిస్తే కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని, సమాజంలో ప్రజల వైపు నిలబడి ప్రశ్నించే నాయకులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని, రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ క్యాడర్ను ముందుగానే సిద్ధం చేసుకుని ఎన్నికల సంగ్రామంలో ప్రజల వైపు నిలబడి మాట్లాడేందుకు మన నాయకుల్ని మనం గెలిపించుకోవాలని అన్నారు. ఇల్లందు ప్రాంతంలో క్రియాశీలక రాజకీయాల వైపు అడుగులు వేయాలని, ప్రజా సమస్యలే ఎజెండాగా మార్చుకొని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, విద్యార్థి, యువజన నాయకత్వాలను పెంచుకోవాలని, వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మళ్లీ పూర్వ వైభవం పోసుకొని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వందేళ్ళ వేడుకల్లో భాగంగా ఈ ప్రాంతంలో కూడా ఓ మంచి కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిరియాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, అసిస్టెంట్ సెక్రటరీ దాసరి రాజారాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సదానందం, సహాయ కార్యదర్శి బొల్లి కొమరయ్య, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి కనక తార, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్, డాక్టర్ సుధాకర్, శాఖ కార్యదర్శులు, హమాలి సంఘం కార్మికులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కాటా వర్కర్, సివిల్ వర్కర్స్, ఆటో వర్కర్స్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్, విద్యార్థి, యువజన, సంఘం నాయకులు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**సిపిఐ పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక**

సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్ లో జరిగిన సిపిఐ 18వ పట్టణ మహాసభలో కార్యదర్శి ఎన్నిక జరిగింది. ఈ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు

# కళలు కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్వాల, బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్ కు సన్మానం

**పాల్వంచ టౌన్ జూన్ 29 నవభూమి ప్రతినిధి:** కళలు కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యతయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలో రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళలు కళాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కొత్వాల అన్నారు. సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా కొత్వాలతో పాటు హాజరైన బి ఆర్ ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లను నిర్వాహకులు శాలువా షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాలస్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

## నేడు సిపిఐ టేకులపల్లి మండల 13వ మహాసభ



**టేకులపల్లి జూన్ 29 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) టేకులపల్లి మండల 13వ మహాసభ సోమవారం తన ఇంటి వద్ద ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ తెలిపారు. ఈ మహాసభకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి కే సారయ్య, జిల్లా నాయకులు దేవరకొండ శంకర్ హాజరు కానున్నారు. సకాలంలో మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, శాఖ నూతన కార్యదర్శులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, రైతులు, విద్యార్థి, యువజన, గిరిజన సమాఖ్య, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి మహాసభను విజయవంతం చేయాలని రామ్ చందర్ కోరారు

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### బిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్




**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 29-** జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ )జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో

## మహా టీవీ ఛానల్ పై దాడిని ఖండించండి

### ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ



**బూర్గంపాడు జూన్ 29 నవభూమి:** హైదరాబాద్ లో మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపహాడ్ వెల్ఫేర్ సొసైటీ (రి.నెం.198/24) అధ్యక్షులు డొంకలు చంద్రశేఖర్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేత కెటిఆర్ పై వచ్చిన కథనాలతో ఆ పార్టీ శ్రేణులు మీడియా కార్యాలయంపై ఈ విధంగా దాడులకు పాలు పడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛకు భంగం కల్పించడం హేయమైన చర్య అంటూ పేర్కొన్నారు. అది సరైన మార్గం కాదని, అవసరమైతే లీగల్గా వెళ్లవచ్చు గాని కార్యాలయం, మీడియాపై దాడి చేయడం సమంజసం కాదని సూచన చేస్తున్నట్లు తెలిపారు. మీడియా కార్యాలయంపై దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. దుండగుల దాడిలో గాయపడిన మహా న్యూస్ ఛానల్ సిబ్బందికి సంఘీభావం తెలిపారు

## తల్లాడ మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న దేవరపల్లి పట్టాభిరామ్



**తల్లాడ, నవభూమి, జూన్29:** బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు డి పిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్, అనంతరం వారితో కలిసి అన్నారుగూడెం గ్రామంలో తోట వారి పాప ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గార్ల ఒడ్డు లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్ మనవడి అన్న ప్రసన్న వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ ద్ద శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, వజ్రాల రామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తిపై పీడీ యాక్ట్



**ఖమ్మం, క్రైం, నవభూమి, జూన్ 29:** చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యాయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు

## పాల్వంచలో 11 కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు

**(1వ పేజీ తరువాయి)** కారులో ఉన్న ఆరుగురు వ్యక్తులలో తమను చూసి ముగ్గురు పారిపోయారని, మిగతా ముగ్గురిని పట్టుకొని విచారించగ, ఆ ముగ్గురు కూడ ఖమ్మం జిల్లాకు చెందిన వారేనని తెలిపారు. గంజాయి ని తరలిస్తున్న వారిలో నాగులవంచ గ్రామానికి చెందిన కందిమళ్ళ శ్రీహరి, జొన్నలగడ్డ రాకేశ్ రెడ్డి, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఎస్ కె జావీద్ లు పట్టు బడ్డారు. వీరి వద్ద నుండి గంజాయి ని తరలిస్తున్న రెనాల్ట్ డస్టర్ కారు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగిందని వివరించారు.

## రైతుల ఖాతాల్లో రూ. 206.64 కోట్లు



**కరీంనగర్ నవభూమి, జూన్29:** వానాకాలం సాగుకు రైతు భరోసా సాయం సకాలంలో అందడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఈ నెల 24న సచివాలయంలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా రైతులు ఆ కార్యక్రమాన్ని వీక్షించారు. దీంతో ఈ కార్యక్రమం ఈ విడతకు పూర్తయినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జిల్లాలో 1,90,195 మంది రైతులకు 206.64 కోట్ల రూపాయలు అందాయి. జిల్లాలో 1,90,606 మంది రైతుల ఖాతాల్లో 207,12,04,857 రూపాయలు జమ చేశారు. 411 మంది రైతులకు వారి వారి బ్యాంకు ఖాతాలు, ఇతర సమస్యల కారణంగా జమ చేసిన డబ్బు వారి ఖాతాల్లో చేరలేదు. దీంతో 47,78,114 రూపాయలు ఆ రైతులకు అందలేదు. ఈ సీజన్‌లో 2,10,904 మంది రైతులకు 211,90,69,841 రూపాయలు రైతు భరోసా సాయంగా అందించాల్సి ఉందని గుర్తించారు. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు వారి పట్టాదారు పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర సమాచారం వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఆయా రైతులు అందించిన సమాచారం మేరకు 1,97,524 మంది రైతుల ఖాతాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించి వారి వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. 1,90,606 మంది రైతులకు మాత్రమే డబ్బు ట్రెజరీకి పంపించారు. వివరాలు అప్‌లోడ్ చేసిన రైతుల్లో ఇంకా 6,828 మందికి రైతు భరోసా సాయాన్ని పంపించాల్సి ఉన్నది. విజయోత్సవ సభ అయిన రోజు నుంచి కొత్తగా రైతుల ఖాతాల్లో జమ చేయడానికి ట్రెజరీకి డబ్బు పంపించినట్లు ఆన్‌లైన్‌లో చూపించడం లేదు. దీంతో ఆ రైతులకు ఈ సీజన్‌కు డబ్బు వస్తుందా, రాదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వచ్చే సోమ, మంగళవారాల్లో బ్యాంకు ఖాతాలకు డబ్బు రాని పక్షంలో ఈ సీజన్‌కు ఇక ఇంతే కావచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**మానకొండూర్ మండలంలో అత్యధికం**

జిల్లాలో అత్యధికంగా మానకొండూర్ మండలంలో 20,146 మంది రైతులకు 21.86 కోట్ల రూపాయలు రైతు భరోసా సాయంగా అందింది. అత్యల్పంగా కరీంనగర్ అర్బన్ మండలంలో 12 మంది రైతులు 1.58 లక్షల రూపాయలు పొందారు. ఈ విడతలో చొప్పదండి మండలంలో 13,317 మంది రైతులకు, గంగాధర మండలంలో 14,388, రామడుగు మండలంలో 13,902, ఇల్లందకుంట మండలంలో 10,707, హుజూరాబాద్ మండలంలో 13,672, జమ్మికుంట మండలంలో 12,398, సైదాపూర్‌లో 13,819, వీణవంకలో 14,557 మంది రైతులకు రైతు భరోసా సాయం అందింది. కరీంనగర్ రూరల్ మండలంలో 11,059 మంది రైతులకు, కొత్తపల్లి మండలంలో 7,043, చిగురుమామిడి మండలంలో 12,757, గన్నేరువరం మండలంలో 7,003, శంకరపట్నం మండలంలో 13,658, తిమ్మాపూర్ మండలంలో 11,757 మంది రైతులకు రైతు భరోసా సాయం అందింది